నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

గురువారం 14 డిసెంబర్ 2023
THURSDAY, DECEMBER 14, 2023
NIZAMABAD
పేజీలు : 8
PAGES

# ముమ్మరంగా యాసంగి..

- అంచనాలను సిద్ధం చేసిన వ్యవసాయ శాఖ
- అవసరానికి అనుగుణంగా విత్తనాలు, ఎరువులు సిద్ధం
- జిల్లాలో 5 లక్షల ఎకరాల్లో సాగుకు అవకాశం
- ఇతర పంటలపైనా దృష్టి సారిస్తున్న అన్నదాతలు
- ఇప్పటికే పలుచోట్ల వరినాట్లు షురూ

**నిజామాబాద్** జిల్లాలో యాసంగి పంటలు వేయడానికి వ్యవసాయ శాఖ అధికారులు అంచనాలు సిద్ధం చేశారు. 2023-24 సంవత్సరానికి గాను 5,07,539 ఎకరాల్లో రైతులు పంట సాగు చేయనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. పంటల సాగుకు అవసరమయ్యే విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచారు. కాగా ఈ ఏడాది ఇతర పంటల సాగుపైనా రైతులు ఆసక్తి చూపుతున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడంతో జలాశయాలు నిండుకుండల్లా మారాయి. దీంతో రైతులు ముందస్తుగానే పొలం పనుల్లో బిజీబిజీగా ఉన్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వరినాట్లు షురూ అయ్యాయి.

–ఖలీల్‌వాడి, డిసెంబర్ 13

వివరాలు 3లో





ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

## చరిత్రను తిరగరాసిన ఘనత బాన్సువాడ ప్రజలదే

- అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ బాన్సువాడ
- ధైర్యంగా ఉండండి.. అండగా నేనుంటా..
- పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావాలి..
- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పోచారం

8

నిజామాబాద్ నగరంలో ఆటో డ్రైవర్ల ఆందోళన




## మా బతుకులు ఆగం..

- మహాలక్ష్మి పథకాన్ని సవరించాలని డిమాండ్
- రోడ్డెక్కిన ఆటోవాలాల నిరసన
- ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్

ఉపాధిపై దెబ్బకొట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**మహాలక్ష్మీ** పథకం తమ బతుకులను ఆగం జేసిందని.. కుటుంబాలను పోషించుకోలేక రోడ్డున పడే పరిస్థితి దాపురించిందని ఆటోవాలాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఆటోవాలాలు బుధవారం రోడ్డెక్కి నిరసనలకు దిగారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో సవరింపులు చేయాలని.. లేదంటే తమకు ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ చేశారు.

లోపలి పేజీల్లో



ధర్పల్లి మండల కేంద్రంలో ఆటోలతో ర్యాలీ

## హరితహారం.. లక్ష్యం @53లక్షలు

- సిద్ధమవుతున్న నర్సరీలు
- పూర్తవుతున్న బ్యాగు ఫిల్లింగ్ పనులు
- గ్రామానికి పది వేల మొక్కలు నాటేలా ప్రణాళిక



-వివరాలు 4లో..